
**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములో
మొదటి సలహాదారులు



# సేవ మరియు నిత్యజీవము

నిస్వార్థసేవకు మనకు మాదిరి రక్షకుడు. ఆయన పరిపూర్ణ జీవితము పరలోక తండ్రికి మరియు ఆయన పిల్లలందరికి సేవచేయడానికి అర్పించబడింది. తండ్రి మరియు కుమారుని యొక్క ఐక్య ఉద్దేశమేమనగా మనందరికి అమర్త్యత్వవరమును మరియు నిత్యజీవపు దీవెనలను ఇచ్చుట (మోషే 1:39 చూడండి).

నిత్యజీవమునకు అర్హులగుటకు, యేసు క్రీస్తుయొక్క ప్రాయఃశ్చిత్తము ద్వారా మారాలి—తిరిగి జన్మించి పాపము నుండి కడిగివేయబడాలి. ఐనప్పటికి ఎనిమిదేళ్ళలోపున్న చిన్నపిల్లలు పాపరహితముగా ఉండి, యేసు క్రీస్తు యొక్క ప్రాయఃశ్చిత్తము వలన విమోచింపబడ్డారు (మోషైయా 3:16, 21; మొరోనై 8:10–12).

లెక్కఅప్పగించవలసిన వయస్సుకు వచ్చిన మనందరికి పాపమునుండి శుద్ధీకరించబడి నిత్యజీవమునకు సిద్ధపరచబడుటకు మనల్ని అనుమతించు ఒక ప్రణాళిక కలదు. ఆ సిద్ధపాటు యాజకత్వ అధికారము చేత బాప్తీస్మము మరియు పరిశుద్ధాత్మను పొందుటతో మొదలౌతుంది. తరువాత మనం ఎల్లప్పుడు రక్షకునిని జ్ఞాపకము చేసుకొని, ఆయన మనకిచ్చిన ఆజ్ఞలను పాటించవలెను.

యేసు క్రీస్తు యొక్క ప్రాఃశ్చిత్తము ద్వారా పాపక్షమాపణను పొందిన భావన వలన కలుగు ఆనందం గురించి రాజైన బెంజిమెన్ మోర్మన్ గ్రంథంలో తన ప్రజలతో చెప్పారు. వారి పాపాలకు క్షమాపణ పొందుటకు వారు తమ పిల్లలకు వారు ఒకరికొకరు సేవ చేయ్యాలని మరియు తమ చుట్టూ ఉన్నవారి యొక్క లౌకిక మరియు ఆత్మీయ అవసరాలను తీర్చుటకు ఉండగలిగినంత ఉదారంగా ఉండాలని తరువాత ఆయన వారికి బోధించెను. (మోషైయా 4:11–16.)

ఆయన దీనిని కూడ బోధించారు, "మీరు జ్ఞానము నెర్చుకొనినట్లు ఈ విషయములను నేను మీకు చెప్పుచున్నాను. మీ తోటి ప్రాణుల సేవలో మీరున్న యెడల మీరు మీ దేవుని సేవలోనే ఉన్నారని నేర్చుకొనవలెను" (మోషైయా 2:17.)

యేసు తన సువార్తను బోధించుచు మేలు చేయుచు సంచరించుచుండెను (అపొస్తలుల కార్యములు 10:38 చూడండి). ఆయన రోగులను స్వస్థపరచెను. మృతులను లేపెను. వేలమంది ఆకలిగొని, ఆహారము లేనప్పుడు ఆయన వారికి ఆహారమిచ్చెను (మత్తయి 14:14–21; యోహాను 6:2–13). పునరుత్థానము చెందిన తరువాత ఆయన అపొస్తలులలో అనేకమందికి వారు గలిలయ సముద్రతీరమునకు రాగా ఆయన ఆహారమిచ్చెను (యోహాను 21:12–13 చూడండి). అమెరికాలో

ఆయన రోగులను స్వస్థపరచెను మరియు పిల్లలలో ఒకరి తరువాత ఒకరిని దీవించెను (3 నీఫై 17:7–9, 21).

ఇతరులకు సేవ చెయ్యాలన్న కోరిక మన ప్రభువు మనకు చేసినవాటి కొరకు కృతజ్ఞతను కలిగియుండుటనుండి ఏవిధంగా ఉద్భవిస్తుందో అపొస్తలుడైన యాకోబు మనకు బోధించెను:

"అయితే స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమములో తేరి చూచి నిలకడగా ఉండువాడెవడో వాడు విని మరచువాడు కాక క్రియను చేయువాడైయుండి తన క్రియలో ధన్యుడగును. . .

"తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా - దిక్కులేని పిల్లలను విధవరాండ్రను వారి యిబ్బందిలో పరామర్శించుటయు, యిహలోకమాలిన్యము తనకంటకుండ తన్నుతాను కాపాడుకొనుటయునే." (యాకోబు 1:25, 27).

మీరు శుద్ధీకరింపబడ్డారనుటకు అభయమిచ్చువాటిలో ఒకటి రక్షకుని కొరకు ఇతరులకు సేవచెయ్యాలని ఎక్కువగుచున్న కోరిక. గృహబోధన, దర్శించు బోధనలు ఎక్కువ సంతోషకరముగాను తక్కువ అనుదిన ప్రక్రియలవలె ఉంటాయి. మీరు మరింత తరుచుగా ప్రాంతీయ పాఠశాలలో స్వచ్ఛందముగా ముందుకురావడం లేదా మీ సమాజములో పేదలను సంరక్షించుటలో సహాయపడుటను కనుగొంటారు. లేమిలో ఉన్నవారికి ఇవ్వడానికి మీ దగ్గర కొంచెం ధనమే ఉన్నప్పటికి, ఎక్కువ ఉంటే ఇంకా ఎక్కువ ఇవ్వవచ్చు అని మీరు అశిస్తారు ( మోషైయా 4:24 చూడండి). మీ పిల్లలకు సేవచేయుటకు ఆతృత కలిగియుండి, ఇతరులకు వారేవిధంగా సేవచేయగలరో చూపిస్తారు.

మీ స్వభావము మారినప్పుడు, గుర్తింపు లేకుండానే ఎక్కువ సేవ చెయ్యాలన్న కోరికను మీరు కలిగియుంటారు. దేవుడు మరియు ఆయన పిల్లలకు తప్ప మరెవరికి తెలియకూడదన్న సంకల్పంతో గొప్ప బహుమానాలుగా ధనమును, సేవను ఇచ్చిన రక్షకుని శిష్యులను నేను యెరిగియున్నాను. ఈ జీవితంలో వారిని దీవించడం ద్వారా దేవుడు వారి సేవను గుర్తించారు మరియు రాబోవు నిత్యజీవితంలో ఆయన వారిని దీవిస్తారు (మత్తయి 6:1–4; 3 నీఫై 131–4 చూడండి).

ఇతరులకు సేవచెయ్యాలన్న ఆజ్ఞను మీరు పాటించినప్పుడు (మత్తయి 22:39 చూడండి), మీ గర్వపు భావనలలో మార్పును మీరు భావించారు. వారిలో ఎవరు గొప్పవారని తర్కించినప్పుడు రక్షకుడు తన అపొస్తలులను సరిదిద్దెను. ఆయన ఇలా చెప్పెను:

"మీరు గురువు పిలువబడవద్దు: క్రీస్తు ఒక్కడే మీ గురువు.

"మీలో అందరికంటే గొప్ప వాడు మీ పరిచారకుడై యుండవలెను" (మత్తయి 23:10–11).

ఇతరులనుండి మనం ఏవిధంగా నేర్చుకోగలమో రక్షకుడు మనకు బోధిస్తున్నారు. ఆయన పరిపూర్ణముగా సేవచేసెను, మరియు ఆజ్ఞ వెంబడి ఆజ్ఞగా ఆయన నేర్చుకొన్నట్లే మనము కూడ సేవ చేయుటకు నేర్చుకొనవలెను (సి మరియు ని 93:12–13 చూడండి). మనము చేసే సేవద్వారా, మనము మరింత ఆయనవలె కాగలము. ఆయన ప్రేమించినట్లుగానే మనము మన శత్రువులను ప్రేమించుటకు మన హృదయము యొక్క బలమంతటితో ప్రార్థిస్తాము. (మత్తయి 5:43–44; మొరోనై 7:48). అప్పుడు మనము చివరకు ఆయనతో మరియు పరలోకపు తండ్రితో నిత్యజీవమును పొందుటకు సరిపోతాము.

రక్షకుని బోధనలను మరియు మాదిరిని వెంబడించినప్పుడు సేవచేయుటకు మనం మరింత పరిపూర్ణముగా ముందుకు రాగలమని నేను వాగ్దానము చేస్తున్నాను.

---

**ఈ సందేశమునుండి బోధనలు**

సేవ చేయు అవకాశముల కొరకు ప్రార్ధన చేయమని పన్నెండుమంది అపొస్తలుల సమూహమునకు చెందిన అధ్యక్షులు ఎమ్ రస్సెల్ బ్యాలర్డ్ మనల్ని ప్రోత్సహించారు: "అనుదినము మీ ఉదయకాలపు ప్రార్ధనలలో ఆయన విలువైన పిల్లలలో ఒకరికి సేవచేయుటకు ఒక అవకాశాన్ని గుర్తించుటకు నడిపించమని పరలోక తండ్రిని అడగండి. తరువాత సహాయం చేయుటకు ఎవరో ఒకరిని వెదకుచు

దినాన్ని గడపండి" ("మీరు ఆత్రుతతో నిమగ్నమై యుండండి," ఎన్‌సైన్ లేదా లియహోనా, నవం. 2012, 31). మీరు బోధించే వారు అనుదినము సేవచేయుటకు అవకాశాలకొరకు ప్రార్థించి తరువాత దినమంతా వాటికొరకు వెదకుటకు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొమ్మని ఆహ్వానించుటకు యోచించండి.

## యువత

### ఆమె ప్రార్థనకు జవాబు

**సిఫిలిలే ఖుమాలో చేత**

ఒకరోజు రాత్రి వేరొక విశ్వాసానికి చెందిన ఒక స్నేహితురాలు నన్ను దర్శించింది. నేను సాధారణంగా ఒంటరిగా నా లేఖనాలను అధ్యయనం చేస్తాను, మరియు ఆ రాత్రి అధ్యయనము చేయుటకు వాటిని బయటకు తీసాను. నా లేఖన అధ్యయనానికి ఆమెను ఆహ్వానించాలని నేను ప్రేరేపించబడ్డాను కాని నేను భయపడి, ఒంటరిగానే అధ్యయనం చేయడం మొదలు పెట్టాను. ఆత్మయొక్క ఒక ప్రేరేపణను అలక్ష్యం చేసానని నాకు తెలుసు. కొద్ది నిమిషాల తరువాత నేను జాగ్రత్తగా అడిగాను, "నాతో లేఖనాలు అధ్యయనం చేస్తావా?" సందేహించకుండా నా స్నేహితురాలు "అవును" అని సమాధానం చెప్పింది.

తరువాత మేము మోర్మన్ గ్రంథాన్ని చదివాము. ఆమె కొన్ని ప్రశ్నలు అడిగింది మరియు నేను సమాధానం చెప్పగా పరిశుద్ధాత్మ నన్ను నడిపించడం నేను అనుభూతిచెందాను. మోర్మన్ గ్రంథము యొక్క సత్యత్వాన్ని గూర్చి నా సాక్ష్యాన్ని చెప్పాను. దీనిని నేను చేసిన తరువాత, ఆమె నాతో ఇలా చెప్పింది, "రోజంతా నేను ఏడుస్తూ, భయంతో ఉన్నాను. సహాయం కొరకు నేను దేవుని ప్రార్థించగా, అప్పుడే నువ్వు నీతో లేఖనాలను చదవమని అడిగావు. ఇప్పుడు నేను చాలా బాగున్నాను. కృతజ్ఞతలు."

ఒక ప్రార్థనకు జవాబిచ్చుటకు మరియు అవసరతలో ఉన్న ఆయన పిల్లలలో ఒకరికి సేవచేయుటకు ప్రభువు నన్ను ఒక సాధనముగా ఉపయోగించుకొన్నారు. ప్రేరేపణలు జ్ఞానియైన మహిమగల తండ్రినుండి వచ్చే దైవిక సూచనలని నాకు తెలుసు. మన భయాలను మనం ప్రక్కనపెడితే, ఆయన శక్తి మన విధేయత ద్వారా ప్రత్యక్షపరచుటకు ఆయనను మనం అనుమతిస్తాము.

**రచయిత్రి గౌటెంగ్, దక్షిణ ఆఫ్రికాలో నివసించును**

## పిల్లలు

### సేవ చేయుటకు మార్గాలను వెదకండి

మీరు యేసు క్రీస్తును వెంబడించుటకు మరియు ఇతరులకు సేవచేయుటకు ఎన్నుకోవచ్చు. కుటుంబ సభ్యులలో ఒకరికి లేక ఒక స్నేహితుడికి సేవచేస్తున్నట్లు మీ బొమ్మను గీసి ప్రతిరోజు మీరు దయతో ఉండాలని గుర్తుచేయు ఒక ప్రదేశములో దానిని ఉంచండి.

© 2014 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడినది. ఆంగ్ల అనువాదము: 6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *First Presidency Message, March 2014* యొక్క అనువాదము. Telugu 10863 421

# లోకమునకు వెలుగు: యేసు క్రీస్తు యొక్క దైవిక నియమిత కార్యము

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

*ఈ సందేశమును అధ్యయనము చేయుము, మరియు మీరు దర్శించు సహోదరిలతో తగిన విధంగా దీనిని చర్చించుము. రక్షకుని యొక్క జీవితము మరియు మిషనును గ్రహించుట ఆయన యందు మీ విశ్వాసమును ఎలా వృద్ధి చేయును మరియు దర్శించు బోధన ద్వారా మీరు కావలికాయు వారిని దీవించును? అధిక సమాచారము కొరకు, reliefsociety.lds.org కువెళ్ళండి.*

*రక్షకుని మిషను యొక్క దశలను వివరించు దర్శించి బోధించు సందేశముల క్రమము యొక్క భాగము.*

యేసు క్రీస్తు లోకమునకు వెలుగని మనం అర్థం చేసుకున్నప్పుడు, ఆయనయందు మన విశ్వాసాన్ని పెంచుకొని, ఇతరులకు వెలుగుగా మారతాము. క్రీస్తు ఆయన పాత్రగురించి "లోకమునకు వచ్చు ప్రతి పురుషుని (మరియు స్త్రీని) వెలిగించు నిజమైన వెలుగుగా" సాక్ష్యము చెప్పెను (సి మరియు ని 93:2) మరియు మనం "లోకములో ప్రకాశించునట్లు (ఆయన) కాంతిని పట్టుకొమ్మని" ఆయన కోరారు (3 నీఫై 18:24).

మన ప్రవక్తలు క్రీస్తు యొక్క వెలుగు గురించి సాక్ష్యమిచ్చారు. ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులైన అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చెప్పారు: "రక్షకుని పోలి జీవించుటకు ప్రయత్నించుటకు ఎన్నుకొనిన ప్రతిసారి మీరు మీ సాక్ష్యాన్ని బలపరచుకొంటారు. ఆయన లోకమునకు వెలుగని చివరకు మీయంతట మీరు తెలుసుకుంటారు . . . మీ జీవితంలోనున్న క్రీస్తుయొక్క వెలుగును ఇతరులకు మీరు పరావర్తనము చెందిస్తారు."[1]

మనం లోకమునకు వెలుగుగా ఉండుటను గూర్చి పన్నెండుమంది అపొస్తులుల కోరమునకు చెందిన ఎల్డర్ క్వింటన్ ఎల్. కుక్ ఇలా చెప్పారు: "మనం మన కుటుంబాలను కాపాడి, మన సమాజాలలో వెలుగును, నిరీక్షణను, నీతిని భద్రపరచుటకు మనం చేయగలిగినదంతా చేయుటకు మంచి ఉద్దేశముగల జనులతో కలిసి ముందుండవలసిన అవసరమున్నది."[2]

### *లేఖనములనుండి*

యోహాను 8:12; సిద్ధాంతము మరియు నిబంధనలు 50:24;115:5

### *మన చరిత్రనుండి*

కడవరి దిన పరిశుద్ధ స్త్రీలు నేడు తమ కాంతిని పట్టుకొనియుండుటను కొనసాగిస్తున్నారు

హాంకాంగ్, చైనాలోని ఒక ఎత్తైన భవనములో 80వ అంతస్తులో, శారీరక వైకల్యము కలిగియున్న ఒంటరి సహోదరి-ఆమె కుటుంబములో ఏకైక కడవరిదిన పరిశుద్ధ స్త్రీ-ఆమె మరియు సందర్శకులు ఆత్మ ప్రభావమును భావించగల పరలోకమువంటి గృహమును సృష్టించెను. ఆమెకు సమీపంలో తన లేఖనాలను, తన ఉపశమన సమాజ కరపుస్తకమును మరియు కీర్తనల పుస్తకాన్ని ఉంచింది. ఆమె పూర్వీకులకు విధులను నిర్వర్తించుటకు దేవాలయానికి ప్రయాణం చేసింది.[3]

బ్రెజిల్ లో ఒక నీతిగల తల్లి తన పిల్లలను సువార్త వెలుగులో పెంచింది. ప్రాథమిక పాటలు ఆమె ఎత్తని ఇటుక గృహంలో గాలిని నింపాయి, మరియు లియహోనా లోని దేవాలయ, దేవుని ప్రవక్తల మరియు రక్షకుని పటములు గోడని కప్పివేసాయి. తమ పిల్లలు నిబంధనలో జన్మించుటకు దేవాలయములో ముద్రవేయబడుటకు ఆమె మరియు అమెభర్త త్యాగము చేసారు. ఆమె నిరంతర ప్రార్థన ఏమనగా ఆమె పిల్లలను వెలుగు, సత్యము మరియు సువార్త బలముతో పెంచుటకు ప్రభువు సహాయము చేయవలెను.[4]

**వివరణలు**

1. హెన్రీ బి. ఐరింగ్, "A Living Testimony," *Ensign* or *Liahona*, మే 2011, 128.
2. క్వింటన్ ఎల్. కుక్, "Let There Be Light!" *Ensign* or *Liahona*, నవం. 2010, 30.
3. See *Daughters in My Kingdom: The History and Work of Relief Society* (2011), 163–64.
4. See *Daughters in My Kingdom*, 164.

## *నేనేమి చేయగలను?*

1. నేడు లోకానికి వెలుగుగా ఉండటమంటే ఏమిటో చర్చించండి.
2. క్రీస్తు యొక్క వెలుగును వెంబండించడం ఏవిధంగా శ్రమలను సహించుటకు సహాయపడుతుందో ఆలోచించండి.

© 2014 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడినది.
ఆంగ్ల అనువాదము:6/13. అనువాద ఆమోదము: 6/13. Translation of *Visiting Teaching Message, March 2014* యొక్క అనువాదము. Telugu. 10863 421